# స్వచ్ఛ పంచాయతీగా చల్లపల్లి

## స్వచ్ఛాంధ్ర రాష్ట్ర అవార్డును అందుకున్న చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి, ఈవో మాధవేంద్రరావు




చల్లపల్లిఎల్లో సింగం న్యూస్

చల్లపల్లి : స్వచ్ఛ పంచాయతీగా చల్లపల్లి గ్రామ పంచాయతీ స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్రస్థాయి అవార్డును సాధించింది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం రాత్రి జరిగిన స్వచ్ఛ ఆంధ్ర ఆవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డీపీఓ అరుణ, కార్యదర్శి పివి. మాధవేంద్రరావులు అవార్డును అందుకున్నారు. రాష్ట్రంలో ఆరు పంచాయతీలను రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికకాగా అందులో చల్లపల్లి ఒకటి కావటం విశేషం. రాష్ట్రమంత్రులు పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారధి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, ఉన్నతాధికారులు తదితరులు ఆవార్డుల ప్రదానోత్సవంలో ఉన్నారు.సంపద తయారీకేంద్రంఉన్నతాధికారులు తదితరులు ఆవార్డుల ప్రదానోత్సవంలో ఉన్నారు.సంపద తయారీకేంద్రం పనితీరు, క్లీన్ అండ్ గ్రీన్ విజిబుల్ విలేజ్, గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, కమ్యూనిటీ టాయిలెట్స్, వర్మికంపోస్ట్ తయారీ.. విక్రయం, డ్రై వేస్ట్ సేకరణ.. విక్రయం, చెత్త సేకరణ, గ్రీన్ అంబాసిడర్స్ పనితీరు, గ్రామంలో మొక్కల పెంపకం వంటి ఎనిమిది అంశాలలో పనితీరును ప్రామాణికంగా తీసుకుని వివిధ స్థాయిలో బృందాలు, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ బృం దం పరిశీలన అనంతరం వారి నివేదిక, సిఫార్సుల ఆధారంగా చల్లపల్లి పంచాయతీ స్వచ్ఛ పంచాయతీగా రాష్ట్ర అవార్డుకు ఎంపికైంది.

# గ్రామసభకి పోలీసులు ఎందుకు

## అరెస్టు లు చేస్తామంటూ బెదిరింపులు

### హెూమ్ మంత్రి తో మాట్లాడిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు

స్థానిక పెదఖండేపల్లి లో గ్రామ సభ ఏర్పాటు చేయడం అయినది. గ్రామ సభ కి పోలీసులు బందోబస్తు తో హాజరు అవడం చర్చనీయాంశం అయింది. %మీావీజు% పార్క్ ల గురించి మాట్లాడితే అరెస్టు లు చేస్తామని బెదిరింపులు వచ్చిన విషయం తెలుసుకున్న రఘురాజు గ్రామ సభ కి హాజరు అయ్యారు. తాను స్వయం గా హెూమ్ మంత్రి తో మాట్లాడటం జరిగింది అన్నారు. హెూమ్ మంత్రి అటువంటి ఆదేశాలు ఏమి ఇవ్వలేదు అని, గ్రామ సభ లో ప్రజలు తమ సమస్యలు చర్చించుకుంటారని , రాజ్యాంగ బద్ద సంస్థ లు అయిన గ్రామసభ కి పోలీసులు విఘాతం కల్పించకూడదు అని అన్నారు అని గ్రామ సభ లో తెలిపారు. ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలు లేకపోయినా పోలీసులు ఎందుకు బందోబస్తు తో హాజరు అయ్యారు అన్నది చర్చనీయాంశమైనది



# గ్రామసభలు పక్కాగా నిర్వహించాలి

### గ్రామసభ సభ్యులు లేననేత్తిన ప్రతీ అంశాన్ని మినుట్స్ లో నమోదు చేయాలి: ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు

స్థానిక పెదఖండేపల్లి లో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభ లో ఇందుకూరి రఘు రాజు పాల్గొన్నారు. గ్రామ సభ లో సభ్యులు లేవనెత్తిన ప్రతీ అంశాన్ని , మినిట్ బుక్ లో రాయాలి అని అన్నారు. ప్రజలు లేవనెత్తిన ప్రతీ సమస్యను పరిష్కరించి ప్రజల కి జవాబుదారి తనం గా ఉండాలి అని నిర్దేశించారు. గ్రామసభ కి చట్ట బద్ధత ఉంది అని , గ్రామ సభ లు హుందాగా నిర్వహించి ప్రజలు ఎక్కువ సంఖ్య లో హాజరు అయ్యేలా చూడాలి అని తెలిపారు. గ్రామసభ లో డిపార్టమెంట్ ల వారీ గా సమీక్ష చేసి, ప్రజల నుండి వచ్చిన సమస్యలు విని, ప్రతీ సమస్య ను పరిష్కరిస్తాము అని అన్నారు.ప్రతీ అంశాన్ని మినిట్ లో నమోదు చేయమని కార్యదర్శికి సూచించారు. గ్రామసభ కి గ్రామసభ సభ్యులు మాత్రమే కాకుండా ఇతరులు రావడం తో సభ కాసేపు వాయిదా పడింది. పంచాయతీ విస్తరణఅధికారి వారు కలుగ జేసుకుని గ్రామసభ కి గ్రామానికి చెందిన గ్రామసభ సభ్యులు మాత్రమే హాజరు కావడానికి అర్హులు అని చెప్పడం తో వారు గ్రామసభ నుండి వెనుదిరిగారు.



గ్రామసభ లో సభ్యులు మాట్లాడుతూ, జిందాల్ యాజమాన్యం తమ భూములు తీసుకుని ఉద్యోగాలు ఇస్తాం, వాటాలు ఇస్తాం అని మోసం చేశారు అని మండిపడ్డారు. గ్రామసభల అనుమతి లేకుండా జిందాల్ కోసం తీసుకున్న తమ భూముల్లో %మీావీజు% పార్క్ లు పెట్టడానికి వీలు లేదని అని అన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు జిల్లాలో ఏర్పాట్ల పై మంత్రి సమీక్ష



జిల్లాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా, నన్నూరు టోల్ గేట్ సమీపంలో ఉన్న రాగమయూరి, నన్నూరు టోల్ గేట్ మరియు గుట్టపాడు ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించడానికి రాష్ట్ర రెవెన్యూ %ఁ% రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి వర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి తదితరులు పరిశీలన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రధాన మంత్రి కార్యక్రమాల స్పెషల్ కోఆర్డినేటర్ వీరపాండియన్, కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, స్థానిక ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు పి. హనుమంతరావు చౌదరి తదితరులు కూడా పాల్గొన్నారు. ప్రధాన మంత్రి పర్యటన సజావుగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు దృఢంగా చేపట్టాలని అధికారులు హామీ ఇచ్చారు.

# రాష్ట్రస్థాయిలో స్వచ్ఛాంధ్ర అవార్డులు...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

స్వచ్ఛాంధ్ర, కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికైన మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ జిల్లా కార్యాలయానికి సీఎం చంద్రబాబు సోమవారం అవార్డులను బహుకరించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన బొబ్బిలికి సంబంధించి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, కమిషనర్ ఎల్ రామలక్ష్మి అవార్డును అందుకున్నారు. విద్యుత్ శాఖ జిల్లా కార్యాలయానికి సంబంధించి జిల్లా అధికారి లక్ష్మణరావు అవార్డును అందుకున్నారు..

# కల్తీ మద్యం వ్యవహారం ఇద్దరు టిడిపి నేతల సస్పెండ్

**- కూటమి ప్రభుత్వం నీతి నిజాయితీకి నిదర్శనం**

**- రెడ్డివారి గురువారెడ్డి**

శ్రీకాళహస్తి,

ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకల చెరువు కల్తీ మద్యం బయటపడడంపై జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన మాటలను ఖండిస్తూ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.2019, 24 మధ్య జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు విషపూరిత మద్యానికి బలైన పేదలు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకున్న దాఖలాలు లేవని.కనీసం ఆ మద్యంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని వాపోయారు, కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకున్నారు.ఇప్పటికే పలువురిని అరెస్టు చేశారు.ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలపై ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంభిస్తోంది అనేదానికి నిదర్శనం,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గం లో కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నాయకులు దాసరిపల్లి జయచంద్రరెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను పార్టీ నుండి సస్పెండ్ చేసి, తగిన విచారణ చేపట్టాలని నిర్ణయించడం జరిగింది.సురేందర్ నాయుడు తో పాటు కొందరిని అరెస్టు చేయడం జరిగింది ఇది కూటమి ప్రభుత్వ, తెలుగుదేశం పార్టీ నిబద్ధతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వానికి నీతి నిజాయితీకి నిదర్శనం అని అన్నారు,ఎవరో ఎక్కడో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి, పార్టీకి అంటగట్టేలా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది.వాస్తవాలను వక్రీకరించి జగన్ మద్యం కుంభకోణంలో కొండత దోపిడీని కప్పిపెట్టుకొనే కుట్ర నాటకం ఆడుతున్నారు. వైసీపీ హయాంలో విజయవాడలో వైకాపా పార్టీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సంబంధించిన బార్ లో కల్తీ మద్యం వల్ల 6గురు చనిపోతే సమర్ధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు,మల్లాది విష్ణుని ఎందుకు సస్పెండ్ చెయ్యలేదో? మీకు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టి మీరు అప్పుడు వారిపై యాక్షన్ తీసుకోలేదని,దేశంలో అతి పెద్ద మద్యం కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ? మీరూ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పని చేసిన అధికారులు ధనంజయ రెడ్డి వీరంతా భాగస్వాములైన కేసులో కూడా జైలుకు పోయినమీరు వైసీపీ పార్టీ నుండి అటు మిథున్ రెడ్డిని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయలేదు తెలుగుదేశం పార్టీ తరఫున ప్రజల తరఫున సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు, మద్యం మాఫియాలో మీకు భాగస్వామ్యం ఉంది కాబట్టి. అప్పుడు వారిపై చర్యలు తీసుకోలేదని అగ్రహం వ్యక్తం చేశారు ,జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదర్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్ లు నిర్ధారించాయని. అయినా జగన్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదు? మీరు మద్యంమాఫియాలో భాగస్వాములు కాబట్టి..?జగన్ పాలనలో జంగారెడ్డి గూడెంలోనే కల్తీ నాటుసారా తాగి 27 మంది పేదల ప్రాణాలు పోతే చర్యలు తీసుకోకుండా సమర్ధించావు.వైసీపీ హయాంలో మద్యం రేట్లు పెంచడం వల్ల మద్యానికి బానిసైన వ్యక్తులు శానిటైజర్ తాగి 48మంది చనిపోయారు. గత ఐదేళ్లు కల్తీ మద్యంతో దోచుకున్న డబ్బులతో ఆఫ్రికా లో సునిల్ రెడ్డి, చెవిరెడ్డి, ద్వారంపూడి వైసీపీనేతలు వ్యాపారలు చేస్తున్నారని..మీ యొక్క ఆఫ్రికా నేరాల్ని చంద్రబాబుకు అంటగట్టి సాక్షిలో బ్యానర్ ఐటమ్ గా వ్రాస్తే నమ్మడానికి ఆంధ్రులు అమాయకులు కాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు,తమ పార్టీ వారైనా మద్యం మాఫియా నిందితులని తెలిసి సస్పెండ్ చేసిన చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం అని ఇప్పటికైనా ఇలాంటి జగన్మోహన్ రెడ్డి అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# కృష్ణమ్మ పరవళ్లతో మురిసిన మడకశిర....

**- మనూరు చెరువుకు చేరిన కృష్ణా జలాలకు ఎం.ఎస్.రాజు హారతి**

**- పండుగ వాతావరణంలో జలహారతిని నిర్వహించిన టీడీపీ నేతలు**





మడకశిర :(ఎల్లో సింగం): హంద్రీనీవా ప్రాజెక్టులో భాగంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర నియోజకవర్గంలోని మనూరు చెరువులోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కిన సందర్భంగా కృష్ణా జలాలకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని మడకశిర టీడీపీ నేతలు పండుగ వాతావరణంలో నిర్వహించారు. జలహారతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నియోజకవర్గా పార్టీ నాయకులు పాల్గొని జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు మనూరు చెరువులో కేరింతలు కొడుతూ కృష్ణా జలాలకు స్వాగతం పలికారు. జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబుగారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర నియోజకవర్గ రైతులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు, సింగిల్ విండో అధ్యక్షులు, మహిళలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సత్యసాయి పుట్టపర్తి జిల్లాగా మారుద్దాం

**-పుట్టపర్తి నుంచే ప్లాస్టిక్ రహిత పట్టణంగా నాంది పలుకుతాం**

**-ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తాం**

**-కాలుష్య రహిత దీపావళి పండుగగా చేసుకుందాం**

**-స్వచ్ఛ్ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమంలో -పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు**





పుట్టపర్తి :06(ఎల్లో సింగం): ప్లాస్టిక్ రహిత జిల్లాగా సత్యసాయి పుట్టపర్తినీ తీర్చిదిద్దుదామని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి శిల్పారామంలో సోమవారం స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు ఇక్కడి నుంచే నాంది పలుకుతామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి నిర్మూలనకు ప్లాస్టిక్ నిషేధమే ప్రథమ కర్తవ్యం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్లాస్టిక్ నిషేధిత పుట్టపర్తిగా మార్చి కాలుష్యం లేని పట్టణంగా మారుద్దామని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను మాత్రమే వాడే విధంగా ప్రజల్లో చైతన్యం రావాలని కోరారు. అలాగే ఈ దీపావళికి కాలుష్యం లేని టపాసులు వాడాలని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు వల్ల కాలుష్యం పెరిగి వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు. వీటి వల్ల ప్రజలకు అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని వీటి వాడకాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల నేటి సమాజంలో క్యాన్సర్ బారినబడి ఎక్కువమంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా పూర్తిగా తగ్గించాలని కోరారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామని పేర్కొన్నారు. చెట్లు నాటడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒక చెట్టు లక్ష కేజీల ఆక్సిజన్ ను ఉత్పత్తి చేస్తుందని ఉదాహరణగా ప్రజలకు వెల్లడించారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి మొక్కలు పెంపకాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డు కార్యక్రమంలో కదిరి మున్సిపాలిటీ, చిలుమత్తూరు పంచాయతీ కార్యాలయం తోపాటు పలువురికి అవార్డులను మరియు ప్రశంస పత్రాలను అందజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో తిరుపతి జిల్లా ముందంజ

## 18 కేటగిరీల్లో 51 అవార్డులు ఎ రాష్ట్ర స్థాయిలో తిరుపతి మునిసిపాలిటీకీ పురస్కారం

తిరుపతి అక్టోబర్ 6(ఎల్లో సింగం): రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర –%స్వర్ణాంధ్ర అవార్డుల ప్రక్రియలో తిరుపతి జిల్లా గర్వించదగ్గ విజయాన్ని సాధించింది. జిల్లా స్థాయిలో మొత్తం 18 విభాగాల్లో 51 అవార్డులు, అలాగే రాష్ట్ర స్థాయిలో తిరుపతి మునిసిపాలిటీకి ఒక అవార్డు లభించడం విశేషం. ఈ సందర్భంగా తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్ అండ్ బ్యుటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, డైరెక్టర్ రమేష్ బాబు, బెస్త కార్పోరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిపి ఓ సుశీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం వినూత్న థీమ్‌లతో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్ అండ్ బ్యుటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, డైరెక్టర్ రమేష్ బాబు, బెస్త కార్పోరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిపి ఓ సుశీలాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం వినూత్న థీమ్‌లతో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 9 నెలలుగా తిరుపతి జిల్లా తద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కలిగించేందుకు ప్రత్యేకంగా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ అవార్డుల్లో భాగంగా ఉత్తమ హరిత అంబాసిడర్లు – 5, ఎన్‌జీఓలు – 2, స్వచ్ఛతా వారియర్లు – 5, అంగన్వాడీలు – 5, సర్కారు కార్యాలయాలు – 3, బస్ స్టేషన్లు – 1, గ్రామ పంచాయతీలు –5, ఆసుపత్రులు – 3, హాస్టల్స్ – 3, పరిశ్రమలు – 3, రెసిడెన్షియల్ పాఠశాలలు – 1, రైతు బజార్లు –1, పాఠశాలలు – 5, వాఖీం – 3, గ్రామ సంస్థలు – 5 తదితర విభాగాల్లో అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, స్వచ్ఛత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంప్రజలభాగస్వామ్యంతోవిజయవంతమవుతోందని, జిల్లా అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేసిన ఫలితంగా ఇవి సాధ్యమయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు




నాయుడు గారి దూరదృష్టితో రాష్ట్రం పరిశుభ్రత పరంగా దేశానికే ఆదర్శంగా మారుతోందని, ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ శుద్ధి, ఆరోగ్య చైతన్యం, ప్లాస్టిక్ నిర్మూలన వంటి ముఖ్య అంశాల్లో ప్రజల్లో అవగాహన పెరిగిందని పేర్కొన్నారు.

ఈ విజయాన్ని సాధించడంలో జిల్లా కలెక్టర్, కమిషనర్, అన్ని శాఖల అధికారులు, శానిటేషన్ సిబ్బంది ముఖ్య పాత్ర వహించారని ప్రశంసలు అందుకున్నారు. చివరగా, ఈ విజయం జిల్లాకు గర్వకారణం గా నిలిచిందని, రాబోయే రోజుల్లో తిరుపతి జిల్లాను "పూర్తి స్వచ్ఛ జిల్లా"గా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఇంటికీ లాభం

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**- 24వ డివిజన్‌లో సూపర్ జిఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమం**

రాజమహేంద్రవరం :(ఎల్లో సింగం)

కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 24వ డివిజన్‌లో కూటమి నాయకులతో కలిసి సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని దుకారణాలు, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందచేసి సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందచేసి సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. "జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి," అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు మాట్లాడుతూ జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏద్కైతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జిఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జిఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తా ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ జిఎస్టీలో తీసుకువచ్చిన నూతన



సంస్కరణల వల్ల సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్, పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను సంపదగా మార్చాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపు

**-శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్**

**-నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

**-ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర 2025 కార్యక్రమం**





శ్రీకాకుళం,-(ఎల్లో సింగం)

పరిశుభ్రతను ప్రజా జీవితంలో భాగం చేయాలని, చెత్తను సంపదగా మార్చే దిశగా ప్రజలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు%-%2025 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ నాటికి జిల్లాలో 95 శాతం ఇంటింటికీ చెత్త సేకరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అలాగే, బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా 623 గ్రామాలను ప్రకటించడం, తొమ్మిది మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి లక్ష్యాలను వివరించారు. ఈ కృషికి తోడు రాష్ట్ర స్థాయిలో రెండు, జిల్లా స్థాయిలో 46 స్వచ్ఛ అవార్డులు శ్రీకాకుళం జిల్లాకు దక్కడం గర్వకారణమని ఆయన అభినందించారు. ఈ స్వచ్ఛ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకుపోయేందుకు కలెక్టర్ మరిన్ని కీలక చర్యలను ప్రకటించారు. ప్రతి సచివాలయంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి, పౌరుల నుంచి సేకరించిన కిలో చెత్తకు రూ.10 చెల్లిస్తామని తెలిపారు. ప్రజలు రోడ్లపై, కాలువల్లో చెత్త వేయకుండా శానిటరీ వర్కర్లకు సహకరించాలని కోరారు. రాబోయే అక్టోబర్ 2 (గాంధీ జయంతి) నాటికి స్వచ్ఛ అవార్డుల్లో అన్ని శాఖలు పురోగతి సాధించాలని లక్ష్యంగా రాబోయే అక్టోబర్ 2 (గాంధీ జయంతి) నాటికి స్వచ్ఛ అవార్డుల్లో అన్ని శాఖలు పురోగతి సాధించాలని లక్ష్యంగానిర్దేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఒక స్వచ్ఛ సేవకుడు తయారు కావాలని కోరారు. స్వర్ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఇప్పటికే రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సారధ్యంలో దాన్ని సాధించే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్లాస్టిక్ మహమ్మారిపై యుద్ధం చేయాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజాప్రతినిధులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకున్న నేలబొంతు ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికా పాఠశాల, శ్రీ గౌరీశంకర మహిళా సమాఖ్యను వారు ప్రత్యేకంగా అభినందించారు. పరిశుభ్రతపై ప్రతి సంస్థలోనూ సుస్థిరమైన సంస్కృతి ఏర్పడాలని, విజేతల నుంచి ఇతర విభాగాలు ప్రేరణ పొందాలని వారు సూచించారు. అవార్డు పొందిన విభాగాలు ఈ సందర్భంగా ప్రాంగణంలో తమ విజయాలను తెలియజేస్తూ ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేశాయి. అలాగే అవార్డు సాధించిన వారికి ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందజేశారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నుంచి పాల్గొన్న కార్యక్రమాన్ని లైవ్ ద్వారా వీక్షించే ఏర్పాటు చేశారు.బలగకు చెందిన విజయ ప్రభ మాట్లాడుతూ, తాను గత 5 ఏళ్లుగా హెూమ్ కంపోస్ట్, టెర్రస్ గార్డెన్ ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. తడి చెత్తను శ్రద్ధతో కంపోస్ట్ చేయడం ద్వారా చెత్త శుద్ధి, మంచి ఆర్గానిక్ ఆహారం రెండూ సాధ్యమని తన స్వీయ అనుభవాన్ని పంచుకున్నారు. జిల్లాలోని అన్ని శాఖాధిపతులు హాజరైన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, డీపీఓ భారతి సౌజన్య, సీపీఓ ప్రసన్న లక్ష్మీ, ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, ఇప్పిలి వీధి స్వచ్ఛ వారియర్ రత్నాల అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 29 న పెదఖండేపల్లి గ్రామసభ ఎందుకు రద్దు చేసారు ??

## పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు

స్థానిక పెదఖండేపల్లి లో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభ లో ఇందుకూరి రఘు రాజు గారు సెప్టెంబర్ 29 న జరగాల్సిన గ్రామసభ ను ఎందుకు అకస్మాత్తు గా రద్దు చేసారు అని ప్రశ్నించారు. చట్ట ప్రకారం అజెండా ఇచ్చి, దండోరా లు వేసినా ఎందుకు గైర్హాజరు అయ్యారు అని అడిగారు. దీనికి పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన సమాధానం సరిగా లేకపోవడం తో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. కొందరు మాకు కంపెనీ కావాలి అని దరఖాస్తు చేసారు అని చెప్పగా, అదే కంపెనీ కోసం 18 సంవత్సరాల కోసం రైతులు భూములు ఇచ్చారు అని, ఇక్కడ కంపెనీలకి వ్యతిరేకం ఎవరూ కాదు అని, భూములు తీసుకున్నప్పుడు రైతులకి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని , %మీావీజు% పార్క్ లు పెట్టేటప్పుడు గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయం తీసుకోవాలి అని అన్నారు. అదే గ్రామ సభ లో చిన్న పౌల్ట్రీ ఫారం పెట్టుకోవడానికి ఒక దరఖాస్తు రావడం విశేషం, చిన్న పౌల్ట్రీ ఫారాలు కోసం గ్రామసభ అనుమతి ఉండాలి అన్నప్పుడు, పెద్ద పెద్ద ఫ్యాక్టరీ లు %మీావీజు% పార్క్ ల కి గ్రామసభ ల



అనుమతి తీసుకోకపోవడం చాలా ఆశ్చర్యం గా ఉంది అని అన్నారు.

# నెల్లూరు నగరంలో 47 పార్కులు సర్వాంగ సుందరంగా ఆధునీకరణ

**- ఏసీ నగర్లో రూ.25 లక్షలతో ఆధునికరించిన మాగుంట సుబ్బరామిరెడ్డి మున్సిపల్ పార్క్**

**- పార్కును అట్టహాసంగా ప్రారంభించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ**

**- నగరంలో ఇప్పటికే 40 పార్కులు ఆధునీకరణ పూర్తి**

**- దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**- అభివృద్ధి పనులకు కాలువలు ఆక్రమణదారులు సహకరించాలని కోరిన మంత్రి నారాయణ**

నెల్లూరు (ఎల్లో సింగం)
ప్రజల మానసిక ఉల్లాసానికి పార్కులను విరివిగా అభివృద్ధి చేస్తున్నామని... అలాగే నెల్లూరు నగరాన్ని దోమలు లేని నగరంగా తీర్చిదిద్దే విధంగా కాలువలను మరమ్మతులు చేయడానికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ కోరారు. నెల్లూరు 14వ డివిజన్లోని ఏసీ నగర్ లో రూ.25 లక్షలతో ఆధునికరించిన మాగుంట సుబ్బరామిరెడ్డి మున్సిపల్ పార్కును సోమవారం మంత్రి నారాయణ అట్టహాసంగా ప్రారంభించారు. డివిజన్ కు ఇచ్చేసిన మంత్రికి స్థానిక టిడిపి శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కాసేపు పార్కులో అందరితో సరదాగా మాట్లాడారు. ఏర్పాట్లను క్షుణ్ణంగా మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నగర పరిధిలోని 47 పార్కులకు గాను 40 పార్కులను ఆధునీకరించడం జరిగిందన్నారు. అలాగే మరో ఏడు పార్కులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మాగుంట సుబ్బరామిరెడ్డి పార్క్ లో వాకర్స్ ట్రాక్ సరిగా లేనందున దాన్ని మరమ్మతులు చేసి పకడ్బందీగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అదేవిధంగా పార్క్ కమిటీ కోరిక మేరకు మూత్రశాలలు, టాయిలెట్లు ఏర్పాట్లు చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. 51, 49 డివిజన్లో కూడా పార్కులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పిల్లలకు పెద్దలకు ఉపయోగపడే విధంగా పార్కులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవకాశం ఉన్నచోట బోట్ షికార్ ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని బోడి గాడి తోట వద్ద ఉన్న పార్క్ ని వాటర్ పార్కుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నగరంలో ప్రవహిస్తున్న వివిధ రకాల డ్రైన్ ల కు సైడ్ వాల్స్ నిర్మించుటకు మార్కింగ్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని, సైడ్ వాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా దోమల నివారణకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. గతంలో రూ.1100 కోట్ల రూపాయలు వెచ్చించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటుకు రూ.960 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని మరో రూ.160 కోట్లను. నేడు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉదాహరణకు ఉయ్యాల కాలువ రామిరెడ్డి కాలువ, తదితరములు ఉన్నాయని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం వినియోగించుకునేందుకు నుండి ఇచ్చుటకు గాను కేవలం రూపాయి చెల్లించవలసి ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నగరంలో పినాకిని, చిల్డ్రన్స్ పార్క్ వాటిని అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ,నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు ,కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి ,డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున ,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు .



# అంతర్గత డ్రైనేజీల అభివృద్ధిపై దృష్టి పెట్టండి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**-మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే....**

**-శివారు కాలనీల్లో రూ.10 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులు పురోగతిని వివరించిన అధికారులు**

**-ప్రత్యేక దృష్టితో టిడ్కో కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి....**

**-ప్రజల సమస్యల పరిష్కారం కోసమే.... సమీక్షా సమావేశాలు**





గుడివాడ (ఎల్లో సింగం)
:గుడివాడ పట్టణ పరిధిలోని అంతర్గత డ్రైనేజీల సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్రమం తప్పకుండా అధికారులతో సమీక్షాసమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శివారు కాలనీలైన ధనియాలపేట కాలనీ, వాంబే కాలనీ, న్యూ ఇందిరానగర్ కాలనీల్లో రూ.10 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు.గుడివాడ సత్యనారాయణపురంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై అధికారులతో ఎమ్మెల్యే రాము చర్చించారు. గుడివాడ పట్టణంలోని అంతర్గత డ్రైనేజీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రత్యేక ప్రణాళికలతో వాటిని అభివృద్ధి పరచాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ... ఎప్పటికప్పుడు ప్రజలకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణంలో సానిటేషన్ మెరుగుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో గుడివాడ సుందరీకరణకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము చెప్పారు.టిడ్కో కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన బోర్ వెల్స్ ద్వారా వస్తున్న నీటి నాణ్యతను తెలుసుకునేందుకు ల్యాబ్ కు పంపుతున్నట్టు చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ సమీక్ష సమావేశంలో గుడివాడ ఆర్డీఓ బాల సుబ్రహ్మణ్యం, కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎం.ఈ ప్రసాద్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, లింగం ప్రసాద్, పంద్రాజ్ సాంబయ్య, మున్సిపల్ డి.ఇలు శివాజీ,సతీష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యపై చలో సీతంపేట

## శాంతియుత ర్యాలీ

సీతంపేట అక్టోబర్ 6(ఎల్లో సింగం)
ఏళ్ల తరబడి గిరిజన సమస్యలుపరిష్కారం కాకపోవడంతో తమ హక్కులను,చట్టాలను కాల రాస్తున్నారని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పెద్దఎత్తున ఆదివాసీ సంఘాల (ఐకాసా) ఆధ్వర్యంలోచలో సీతంపేట కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ఉదయాన్నే చుట్టుపక్కల గిరిజనగ్రామాల నుంచే కాకుండా ఇతర మండలాలనుంచి సీతంపేటసంతమార్కెట్వద్దకుచే రుకున్నారు.అక్కడినుంచి గిరిజనులు శాంతియుత ర్యాలీతో ఆదివాసీలుర్యాలీచేశారు.అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద మానవహారంచేపట్టారు. జీవో 3ను పునరుద్ధరించాలని, స్పెషల్ డిఎస్ సి నిర్వహించాలని, 1/70 చట్టంపగడ్బందీగా అమలు చేయాలంటూ ప్లేకార్డులతోనినాదాలు చేశారు. అనంతరం సీతంపేట ఐటిడిఎవరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఐటిడిఎను సీతంపేటలోనే కొనసాగించాలని,గిరిజన సమస్యలు పరిష్కరించాలని చలో సీతంపేటరెగ్యులర్పిఒను నియమించాలని, ఖాళీగా ఉన్నపోస్టులు గిరిజనులచే భర్తీ చేయాలని నినాదాలతోఐటీడీఎ దద్దరిల్లింది. ర్యాలీ వద్దకు ఎపిఒ చినబాబురావడంతో గిరిజనులు పిఒ రావాలంటూ ఐటిడిఎవద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా జెఎసిఏర్పడిన ఐదో షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీలనాయకులు మాట్లాడుతూ ఆదివాసీల రక్షణకైహక్కులు రక్షించాలని డిమాండ్ చేశారు. మెగాడీఎస్సీ, గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలోఉపాధ్యాయ, ఉద్యోగులను, బదిలీలు,ప్రమోషన్లను ఐటిడిఎ, గురుకుల బైలా ప్రకారంనియమాకాలు చేపట్టాలని కోరారు. సీతంపేట ఐటిడిఎను ఇక్కడే కొనసాగించాలన్నారు. షెడ్యూల్ప్రాంతంలో 100శాతం ఉద్యోగ కల్పనపైనాలుగు ఉమ్మడి జిల్లాల్లోని ఐటిడిఎల్లో వర్క్ షాప్ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్టుగాసీతంపేట ఐటిడిఎ కూడా వర్క్ షాప్ను ఏర్పాటుచేయాలన్నారు. 1/70 పీసా అట్రాసిటీ చట్టాలనుపట్టిష్టంగా అమలు చేయాలన్నారు. కొండపోడు,ప్రభుత్వ భూముల కుపట్టాలిచ్చిరక్షణ కల్పించి ప్రభుత్వం రాయితీలు పొందేలా రక్షణ కల్పించాలన్నారు. ప్రతి మండలం కేంద్రంలో సూపర్స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని, అన్ని ఆదివాసీగ్రామాలను షెడ్యూల్ ఏరియా హెరీదా కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రాంత చట్టాలు ఆదివాసీవీరుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలన్నారు.అనంతరం ఐటిడిఎ పిఒ పవర్ స్వప్నిల్



జగన్నాథ్ వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలజెఎసిఅధ్యక్షులుబి.శ్రీవాసరావు, ఎంపిపిఆదినారాయణ, ఆదివాసీ ఐకాస నాయకులుబి.ఉమామహేశ్వరరావు, రామ్మోహన్ రావు, అదివాసీగిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణరావు,నాయకులునిమ్మకకాంతారావు,సాయికుమార్,మోహన్ రావు, దమయంతి నాయుడు, సర్పంచులు కూర్మారావు, తదితరులు గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రికెటర్‌గా మారిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- ఆర్డీటీలో జర్నలిస్టుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే
- జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో పోటీలు
- సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- వారికి మా సహకారం ఎప్పటికీ ఉంటుందన్న ఎమ్మెల్యే






**అనంతపురం ఎల్లో సింగం ప్రతినిధి:-**
సమాజంలో జర్నలిస్టు పాత్ర ఎంతో కీలకమని వారికి మా సహకారం ఎప్పటికీ ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్టీటీ మైదానంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మంత్రి సత్యకుమార్, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్ తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం మంత్రితో పాటు ఎమ్మెల్యేలు కాసేపు సరదాగా క్రికెట్ ఆడారు. ఎమ్మెల్యే దగ్గుపాటి బ్యాటింగ్ చేస్తూ ఫోర్ కొట్టి అందర్నీ ఎమ్మెల్యేలు కాసేపు సరదాగా క్రికెట్ ఆడారు. ఎమ్మెల్యే దగ్గుపాటి బ్యాటింగ్ చేస్తూ ఫోర్ కొట్టి అందర్నీ ఆకర్షించారు. బౌలింగ్ కూడా చేస్తూ.. ఉత్సాహంగా కనిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం.. అందునా జర్నలిస్టుల పోటీలు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజం కోసం ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేసేవారు జర్నలిస్టులని వారికి నిత్యం అనేక ఒత్తిళు ఉంటాయన్నారు. ఇలాంటి వారికి క్రీడా పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్నిఆయన అభినందించారు.

# విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు చాలా అవసరం

- బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- అనంతపురంలో అండర్-17 బాల,బాలికలకు బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు
- కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి






**అనంతపురం అర్బన్ ఎల్లో సింగం ప్రతినిధి:-**
విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు చాలా అవసరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని నాయక్ నగర్ లోని స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీలో అండర్-17 బాల,బాలికలకు బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అకాడమీ, శాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తోందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాప్ గతం కన్నా ఇప్పుడు బాగా పని చేస్తోందన్నారు. బ్యాడ్మింటన్ క్రీడలో బాగా రాణించి.. అనంతపురంకి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారాం, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు తీర్చడమే మా కర్తవ్యం

- 24వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలిశెట్టి సత్యభామ సుందర్ రాజ్
- కార్పొరేషన్ కమిషనర్ సుజాతకు వినతి పత్రం
- వెంటనే స్పందించిన కమిషనర్ సుజాత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**
కొత్తగూడెం.గాజులారం బస్తీ స్మశాన వాటికలో ప్రాంగణము సమాధులు శుభ్రపరచాలని కార్పొరేషన్ కమిషనర్ సుజాతకు వినతి పత్రం అందజేసిన 56వ డివిజన్ 24వ వార్డు మాజీ కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ సుందర్ రాజ్ దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దీపావళికి గాజులరాజం బస్తీ స్మశాన వాటికలో సమాధుల వద్ద చనిపోయిన వారిని తలచుకుంటూ వారికి ఇష్టమైన ఆహారాలను అక్కడే సిద్ధపరచి ఘనంగా పండుగ వాతావరణంలో సమాధుల వద్ద నిర్వహించడం జరుగుతుందని ఈ నేపథ్యంలో సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ కమిషనర్ సుజాత కి వారి ఛాంబర్ లో వినతిపత్రం అందజేయడం జరిగింది. వెంటనే స్పందించిన కమిషనర్ సుజాత ప్రజల అవసరాలను వెంటనే పరిష్కరిస్తామని వినతి పత్రం అందుకున్న వెంటనే శానిటేషన్ అధికారులను ఆదేశించిన కమిషనర్ సుజాత. వెంటనే స్పందించిన కమిషనర్ సుజాత కు కృతజ్ఞతలు తెలియజేసిన 24వ వార్డు మాజీ కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ సుందర్ రాజ్ దంపతులు.

# విద్యార్థులను హెూం శాఖా మంత్రి పరామర్శ....



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
అనారోగ్య సమస్యలతో బాధపడుతూ విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న కురుపాం గురుకుల పాఠశాల విద్యార్థులను హెూం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పరామర్శించారు.వారికి అందుతున్న వైద్య సౌకర్యాలు గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటుందని వారికి భరోసా కల్పించారు. అనంతరం వైద్యులతో సమావేశమై, విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి అనిత సూచించారు....





**విజయనగరం ఎల్లో సింగం న్యూస్**
శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మాన్సాస్ చైర్మన్, ఆలయ ధర్మకర్త, గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు , ఆయన సతీమణి శ్రీమతి పూసపాటి సునీల గజపతి రాజు , శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు .

# శ్రీ దుర్గాదేవి అమ్మవారి ప్రజలు సుభిక్షంగా ఉండాలి - విక్కుర్తి

ఘంటసాల ఎల్లో సింగం న్యూస్

శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావుఆకాంక్షించారు.విజయదశమి పర్వదినాన్నిపురస్కరించుకుని శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో శ్రీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు.విగ్రహ కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు విక్కుర్తి శ్రీనివాస్ ఆదివారం పలు ప్రదేశాలలో ఏర్పాటు చేసిన అమ్మవార్లను దర్శించుకున్నారు.కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో శ్రీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు.విగ్రహ కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు విక్కుర్తి శ్రీనివాస్ ఆదివారం పలు ప్రదేశాలలో ఏర్పాటు చేసిన అమ్మవార్లను దర్శించుకున్నారు. అవనిగడ్డలోని గుర్రపు చెరువ వద్ద ఉన్న రామాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని ఆదివారం ఉదయం శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళంలో కరకట్ట పైన గల వినాయకుడు గుడి వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారిని, నాయీ బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని అలాగే శ్రీ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవార్లను శ్రీనివాస్ భక్తి శ్రద్దలతో దర్శించుకుని, పూజలు చేశారు. అనంతరం అమ్మవార్లను కమిటీ సభ్యులు నిమజ్జనానికి కృష్ణానదికి తరలించారు.



# నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం

**- సత్యనారాయణ మరణం బాధాకరం**

**- నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం**

**- నియోజకవర్గ శాసనసభ్యులు కూనం నేనీ సాంబశివరావు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

జూలూరుపాడు : సీపీఐ సీనియర్ నాయకులు వల్ల పిన్ని సత్యనారాయణ మరణం బాధాకరమని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని వారి కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు సోమవారం కొత్తూరు గ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు , సత్యనారాయణ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశాడని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నిజాయితీ గల నాయకుడని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు , నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు ఎస్కె నాగుల మీరా, యలంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, యాస రోశయ్య గుండె పిన్ని మధు గార్లపాటి వీరభద్రము, గుడిమెట్ల సీతయ్య కొండ వీరయ్య, పాలెపు ప్రభాకర్ నిమ్మటూరి లచ్చయ్య ,పత్తిపాటి మహేష్ రోశారావు రమణయ్య సొసైటీ మాజీ చైర్మన్ పొలదాసు కృష్ణమూర్తి కాంగ్రెస్ నాయకులు నున్న కృష్ణయ్య తదితరులు నివాళులర్పించారు

# ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమం

## కేంద్ర ప్రభారి అధికారి సాల్మన్ ఆరోక్యరాజ్, ఐఏఎస్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం. ములకలపల్లి మండలం లొ భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల విభాగం అదనపు కార్యదర్శి కేంద్ర ప్రభారి అధికారి సాల్మన్ ఆరోక్యరాజ్, ఐఏఎస్ ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమం కింద మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎస్. జయలక్ష్మి ఆయనతో పాటు ఉన్నారు.ఈ సందర్భంగా కేంద్ర అధికారి పీఎచ్సీ వైద్య అధికారి డా. సాయి కళ్యాణ్ తో మౌఖిక వైద్య సేవలు (ఓపి), ల్యాబ్ పరీక్షలు, మలేరియా కేసులు వాటి చికిత్స గురించి చర్చించారు. అంతేగాక,ఆర్ ఎన్ టీ సి పి (పునఃపరిశీలించిన జాతీయ ట్యూబర్కులోసిస్ నియంత్రణ కార్యక్రమం) నిర్వహణను పరిశీలించారు.ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యాచరణలో భాగంగా ఆరోగ్య సేవల నాణ్యతను అంచనా వేసి, మెరుగుదల అవసరమున్న సందర్శన ఉద్దేశ్యంగా ఉంది.

# అనాధ వృద్ధ వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ

హొళగుంద ఎల్లో సింగం న్యూస్



స్వామి వివేకానంద ట్రస్ట్ ఆదోని, భారత్ యూత్ అసోసియేషన్ హొళగుంద వారి ఆధ్వర్యంలో 45,వ నెల అనాధ వృద్ధ మహిళలకు, నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు స్వామి వివేకానంద ట్రస్ట్ భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు ఈ సోమవారం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన హొటల్ ఈరన్న, ఎర్రమ్మ దంపతులకు,మార్లమడికి గ్రామానికి చెందిన వృద్ధురాలు రాధమ్మ, అంద వికలాంగుడు అయినటువంటి మడ్డీ లక్ష్మన్న, హొళగుంద గ్రామానికి సేవలందిస్తున్నటువంటి గుర్క నిరుపేద కుటుంబాలకు ప్రతి నెల నిత్యవసర సరుకులను ప్రతి ఒక్కరి సహకారంతో అందజేయడం జరుగుతుందని తెలిపారు గ్రామ ప్రజలు సహకారం ఉంటే ముందు ముందు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాల్ని చేపడతామని వారు తెలిపారు

# సీనియర్ పాత్రికేయుడు ప్రజాశక్తి పైడి రాజు మృతి

**- కుటుంబ సభ్యులను పరా మశించిన ప్రజాశక్తి పత్రిక సిబ్బంది**

**- ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించిన పలువురు ప్రజాప్రతినిధులు పత్రికా సోదరులు ప్రభుత్వ అధికారులు,**

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి




శృంగవరపుకోటనియోజకవర్గం కొత్తవలస మండలంలో గత 35 సంవత్సరాలుగాప్రజాశక్తి దినపత్రికలో పాత్రికేయుడుగా కొత్తవలస ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జిల్లాస్థాయి పాత్రికేయ సంఘాల్లో సభ్యునిగా పనిచేసిన గుడివాడ పైడ్రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతూ ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు ఆయన మరణ వార్త విన్న ప్రజలు గత 35 సంవత్సరాలుగా కొత్తవలస మండలంలో అనేక సమస్యలపై ప్రత్యక్షంగానూ కలం తోను పోరాడి సమస్యలు పరిష్కరించాలని ఆయన రాతలు ప్రతి అక్షరానికి ఒక పరమార్థం ఉండేదని అటువంటి పాత్రికేయుడు ఇక లేడు అన్న విషయాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నామని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకు కొత్తవలస మండలంలో గల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాత్రికేయ మిత్రులు ప్రజలు భారీ సంఖ్యలో వారి సగృహానికి చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శి నివాళులు అర్పించారు

# ఆర్ యు బి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలి సిపిఎం పార్టీ నాయకుల నిరసన

## మద్దతు పలికిన విద్యార్థులు

శృంగవరపుకోటఎల్లో సింగం ప్రతినిధి




శృంగవరపుకోట నియోజక వర్గం కొత్తవలస మండల కేంద్రంలో నిన్న సాయంత్రం నాలుగు గంటల సమయంలో కురిసిన భారీ వర్షానికి ఆర్ యు బి అంతర్ మార్గంలో సుమారు 15 అడుగుల మేర నీరు చేరి గత 24 గంటలుగా కొత్తవలస మండలంలో గల సంతపాలెం దెందేరు గులివిందాడ గణిశెట్టిపాలెం గవరపాలెం నిండివలస రామచంద్రపురం గొల్లల పాలెం చీడివలస గ్రామాలతో పాటు సబ్బవరం కోటపాడు మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు నిలిచిపోవడంతో 200 మీటర్ల ప్రయాణించవలసిన వారు ఐదు కిలోమీటర్ల మేర ప్రయాణించి వారి గ్రామాలకు చేరుకోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సోమవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు ఆర్ యు బి అంతర్ మార్గం వద్ద విద్యార్థులు ప్రయాణికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అధికారులు ఆర్ యు బి అంతర్ ప్రత్య న్యాయ మార్గం చూపాలని గత 24 గంటలుగా రెండు మండలాలతో పాటు కొత్తవలస మండలంలో ఉన్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విద్యార్థులు ఉద్యోగులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఈ సమస్యను వెంటనే రైల్వే అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేదా ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని అలా చేయని యెడల రానున్న రోజుల్లో ఆందోళనకు దిగేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గొంప రామకృష్ణ, మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రజా దర్బార్...

## వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేయ డం జరుగుతుందని, ఆ సమస్యలను తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతు లను స్వీకరించారు.తక్షణమే పరిష్కరిం చాల్సిన సమస్యలపై సంబంధిత అధి కారులతో మాట్లాడి పరిష్కరించారు. సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్ సీఎస్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల స మస్యపై అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ను కార్మికులు మర్యాద పూర్వకంగా కలుసుకొని ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మూతపడిన ఫ్యాక్టరీ సమస్యపై ఏళ్ళ తరబడినా ఎవరు మా సమస్య పరి ష్కారంపై మాట్లాడలేదని ,కూటమి ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెల ల్లోనే మా సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ,కూటమి ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెల ల్లోనే మా సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేసినందుకు కార్మికులు ధన్యవాదాలు తెలిపా రు. మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని ఎమ్మెల్యేకు కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే నూతన పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఇల్లు, రేషన్ కార్డులు, బ్యాంకు రుణాలు మంజూరు చేయాల ని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, తది తర సమస్యలపై వినతులు అందించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రజా స మస్యల పరిష్కారమే నా ఎజెండా అని, నియోజకవర్గ ప్రజల క్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు.వచ్చిన విన తులపై సంబంధిత అధికారులకు తెలి యజేసి పరిష్కారం చేయడంతో ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ సీనియర్ నాయ కులు పాల్గొన్నారు...

# అధిక వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి

హొళగుంద ఎల్లో సింగం న్యూస్ అధిక వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలిభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో హొళగుంద మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికిసిపిఐ మండల కార్యదర్శి మారెప్ప రైతు సంఘం కార్యదర్శి రైతు సంఘం నాయకులు కృష్ణయ్య ఆదోని డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ మిరప పత్తి పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలన చేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరకు 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని అలాగే కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సీజన్లో జిల్లా వ్యాప్తంగా రైతులు ఉల్లి టమోటా పత్తి కంది వేరుశనగ మొక్కజొన్న ఆముదం కొర్ర సజ్జ తదితర పంటలో అధిక వర్షాల వల్ల రైతులు వేసిన పంటలు చేతికి రాక వర్షాల వల్ల పంట మొత్తాన్ని నీటిలో మునిగి చాలా వరకు నష్టం జరిగిందని నష్టపోయిన ధాన్యాన్ని రైతులకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి ప్రతి ఒక రైతుకు ఎకరాకు 50 రూపాయలుపంట నష్టపరిహారం ఇవ్వాలని కర్నూల్ జిల్లా వ్యాప్తంగా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు డిమాండ్ చేశారు మార్కెట్లో గిట్టుబాటు ధర లేదని తెలిసి చాలామంది రైతులు పండించిన పంట మార్కెట్లో తెచ్చి రోడ్లమీద బయట పారిట వేసుకోవడం జరుగుతుందన్నారు ఈ పరిస్థితిలో చంద్రబాబు ప్రభుత్వం రైతులను ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు ఏ పంటకు ఎంత పెట్టుబడి అవుతుందన్న విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు లేదన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక క్వింటాలకి 12 రూపాయలు ప్రకారం కొనుగోలు చేస్తామని చెప్పారు వెంటనే ప్రభుత్వమే క్వింటాల్ 3000 రూపాయలు ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు అధిక వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50ఇవ్వాలని వారు కోరారు ఫసల్ బీమా వాతావరణ బీమా ఇన్సూరెన్స్ స్థాయిలో మీ మండలాలలో అధిక వర్షాల వల్ల నష్టపోయిన మండలాలుగా గుర్తించాలని జిల్లాలో రైతులు బ్యాంకులో తీసుకున్న పంట అప్పుని మాఫీ




చేయాలన్నారుఈ కార్యక్రమంలో రైతులు సిద్దయ్య ఏరి స్వామి సర్దార్ మంగయ్య నాగప్ప గాదిలింగప్ప సిపిఐ నాయకులు సిద్దయ్య యూసుఫ్ సలాం సాబ్ ఎంఆర్పిఎస్ నాయకులు హేబ్బటం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## వెలగ పల్లి,గుంపెన్న పల్లి గ్రామాల మధ్యలో ఉన్న పెద్ద కాలువకు బ్రిడ్జి నిర్మించాలని ఐటీడీఏ పీఓకి వినతి పత్రం అందించిన ఆదివాసీ నాయకులు.





రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి): వెలగపల్లి,గుంపెన్నపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి పెద్ద కాలువకు తక్షణమే బ్రిడ్జి నిర్మించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో బి.స్మరన్ రాజ్ కి వినతి పత్రం ఇచ్చామని లక్ష్మీపురం గ్రామస్తులు మరియు ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం గ్రామస్తులు ఇరప పండు,మాజీ సర్పంచ్ కోసు లచ్చన్న దొర (అచ్చిబాబు) మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజుల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం,వి.రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వెలగ పల్లి గుంపెన్న పల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో దేవీపట్నం మండలంలోని (1) డిఎన్ పాలెం, (2)పాము గండి (3)వి.రామన్న పాలెం (4) చొప్ప కొండ (5) తున్నూరు గ్రామ పంచాయతీల పరిధిలోని సుమారు పదివేల మంది ప్రజలు దేవీపట్నం మండల కేంద్రానికి ఆఫీసుల పని నిమిత్తం వెళ్లాలంటే సుమారు 78 కిలోమీటర్లు ప్రయాణం చేసి వెళ్ళవలసి ఉంటుందన్నారు.మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మించడంతో ఈ సీతపల్లి వాగు గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు,వృద్ధులు దాటాలంటే ప్రాణాలను పణంగా పెట్టి దాటవలసి ఉంటుందన్నారు.గతంలో ఈ సీతపల్లి వాగు దాటే సమయంలో చాలామంది కొట్టుపోయి చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు.వెలగపల్లి గుంపెన్నపల్లి గ్రామాల మధ్యలో ఉన్న ఈ సీతపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించడం వలన 25 కిలోమీటర్లు దూరంలో ఉన్న దేవీ పట్నం మండల కేంద్రం దగ్గర అవుతుందన్నారు.స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా మా లక్ష్మీపురం గుంపెన్నపల్లి గ్రామాలలో ప్రజలకు అనారోగ్యం గురైతే డోలుమోతలు ద్వారా ఈ సీతపల్లి వాగు దాటవలసిందే తప్ప అంబులెన్స్ మా గ్రామానికి వచ్చే పరిస్థితి లేదన్నారు.మా గ్రామాలకు అధికారులు,ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు రావాలన్న తప్పనిసరిగా వెలగపల్లి గుంపెన్న పల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి వాగు దాటాల్సిందే అన్నారు.మా గ్రామలలో ఉన్న గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలు, వృద్ధుల్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి వెలగపల్లి గుంపెన్నపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి పెద్ద వాగుకు తక్షణమే డిమాండ్ చేశారు. అలాగే లక్ష్మీపురం గ్రామం నుండి కన్నారం గ్రామాల మధ్య ఉన్న ఐదు కిలోమీటర్ల రోడ్డుకు ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చి బీటీ రోడ్డు వేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోండ్ల చిన్న కొండారెడ్డి,మరియు లక్ష్మీపురం,గుంపెన్నపల్లి,వెలగపల్లి,పాము గండి గ్రామస్తులు మొదలైన వారు పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంక్ సాత్వికను అభినందించిన కార్పొరేషన్ కమిషనర్ సుజాత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం కొత్తగూడెం. మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ ఇ.సంతోష్ కుమార్తె ప్రభుత్వ ఆశ్రమ కళాశాలలో చదువుతూ గత మార్చి లో బైపిసి ప్రథమ సంవత్సరం 440 కి 436 సాధించింది. దసరా సెలవులు సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత సోమవారం కార్యాలయంలో సాత్వికను శాలువాతో సత్కరించి అభినందించారు.ఇదే విధంగా శ్రద్ధగా చదివి వైద్య రంగంలో దసరా సెలవులు సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత సోమవారం కార్యాలయంలో సాత్వికను శాలువాతో సత్కరించి అభినందించారు.ఇదే విధంగా శ్రద్ధగా చదివి వైద్య రంగంలో రాణించాలని.నీట్ కోసం ప్రత్యేక శిక్షణ కు అయ్యే ఖర్చు ను తనే ఇస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్ బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ అహ్మద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరభద్ర చారి,చావా రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ తో ప్రజలకు ఆర్థికలాభం

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట ఎల్లో సింగం ప్రతినిధి: తగ్గిన జీఎస్టీ తో పేద, మధ్యతరగతి, వ్యవసాయ, వ్యాపార, విద్యా, వైద్య రంగాల వారికి ఎంతగానో మేలు జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం జీఎస్టీ 2.0 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 లో రెండు స్లాబులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. గతంలో అత్యధికంగా 28% స్లాబు ఉండేదని దాన్ని పూర్తిగా రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత జీఎస్టీలో 5%,18% స్లాబులు మాత్రమే అమలులో ఉన్నాయన్నారు. జిఎస్టి 2.0 తో రాష్ట్ర ప్రభుత్వానికి 8వేల కోట్ల ఆదాయం తగ్గనుందని,అయితే ఆ మేరకు ప్రజలు లబ్ధి పొందనున్నారని తెలిపారు. తగ్గిన జిఎస్టితో రోజువారీ ఉపయోగించే వస్తువులపై 0 శాతం లేదా 5 శాతం మాత్రమే పన్ను పడుతుందన్నారు. దీనితో ప్రతి కుటుంబానికి రూ.15 వేల వరకూ అదా అవుతుందన్నారు. ప్రజలు రోజువారీ వినియోగించే కిరాణా సామాగ్రి,నిత్యవసరాలపై గతంలో 5%,12%,18% వరకూ పన్నులు ఉండేవని, ఇప్పుడు 0%లేదా 5% శాతానికి తగ్గాయని తెలిపారు. దీనితో సుమారు 13 శాతం వరకు పన్ను ఆదా అవుతుందన్నారు. ఆరోగ్య సేవలు, జీవిత బీమాకు గతంలో 18 శాతం వరకు పన్నులు ఉండేవని, ఇప్పుడు వాటిపై జిఎస్టి పూర్తిగా తొలగించడంతో పేద వర్గాలకు మరింత సులభతరంగా సేవలు అందనున్నాయని తెలిపారు. ట్రాక్టర్లు,పవర్ టిల్లర్లు మొదలైన వ్యవసాయ పరికరాల ధరలు భారీగా తగ్గి రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, స్టేషనరీ సామాను, పాల ఉత్పత్తుల ధరలు తగ్గాయని తెలిపారు. నూతనంగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ పై సామాన్యులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యాపారవర్గాలు సైతం జీఎస్టీ తగ్గింపు వినియోగదారులకు దక్కేలా చూడాలన్నారు. తద్వారా



కొనుగోళ్లు పెరిగి వారికి సైతం వ్యాపారాభివృద్ధి జరుగుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపు ఫలితాలు పేద,మధ్యతరగతి వర్గాలకు సంపూర్ణంగా ఉపయోగపడాలన్నారు.అందుకోసమే సభలు, సమావేశాలతో, ప్రచార పత్రాలతో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి కొత్తపేట నియోజకవర్గ కూటమి కృషి చేస్తుందన్నారు.

# గిరిజన బాలికలను పరామర్శించిన మంత్రులు, ఎమ్మెల్యే విజయ్ చంద్ర...







బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల వసతి గృహంలో పచ్చకామెర్లు బారిన పడి జిల్లా ఆసుపత్రిలో చేరిన బాలికలను మంత్రులు అచ్చెంనాయుడు, గుమ్మడి సంధ్యారాణి పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సోమవారం పరామర్శించారు. పార్వతీపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అలాగే వైద్యులను అడిగి బాలికల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ గిరిజన బాలికలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందుతున్నాయని వెల్లడించారు. మెరుగైన వైద్యం అందుతుందని బాలికలకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు జనరంజకం

## రాష్ట మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

### పాల్వంచ మండలంలో కొత్వాల విస్తృత పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు జనరంజక మైనవని లిరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం, సూరారం, లక్ష్మీదేవి పల్లి, బసవతారక కాలనీ లలో సోమవారం కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. లిమహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,సబ్సిడీపై గ్యాస్ పంపిణీ పథకం,రైతులకు 2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా, సన్నధాన్యం క్వింటాకు 500 రూపాయల బోనస్,రైతు బీమా పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు చేపట్టిందన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్,చిన్నంశెట్టి లక్ష్మీనరసయ్య,దేవిలాల్, కలగట్ల నాగిరెడ్డి,గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి, సామా వెంకటరెడ్డి, పిట్టల రాము, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఆడెపు కాంగ్రెస్ కార్యకర్తలు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్,చిన్నంశెట్టి లక్ష్మీనరసయ్య,దేవిలాల్, కలగట్ల నాగిరెడ్డి,గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి, సామా వెంకటరెడ్డి, పిట్టల రాము, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఆడెపు చిన్న వెంకటరామయ్య,ఇమ్మడి వెంకన్న,అజ్మీర జగదీష్, దేవి, రాజశేఖర్, అంకయ్య, భూక్య శంకర్,చాపా ఎర్రయ్య,దేవా,హుస్సేన్,భూక్య కిషన్, భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవాలు



హొళగుంద ఎల్లో సింగం
రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలు సోమవారం సాయంత్రం మాలమల్లేశ్వర ఉత్సవ మూర్తులు నెరణికి గ్రామం చేరడంతో ముగిశాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కొండపై గుహలో వెలసిన శ్రీ మాలమల్లేవ్వర స్వామి ఉత్సవమూర్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవమూర్తులను నెరణికి గ్రామానికి చేర్చారు. గత నెల 27వ తేదీ నుండి ఈ నెల 6వ తేదీ వరకు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బన్ని ఉత్సవాలకు సహకరించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ విక్రంత్ పాటిల్ ఆదోని, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ డిఎస్పీ వెంకట్రామయ్య ఆలూరు సిఐ రవిశంకర్ హొళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్ తాసిల్దార్ నిజాముద్దీన్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ , అన్ని శాఖల అధికారులకు దేవరగట్టు ఆలయ కమిటీ సభ్యులు నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు

## కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ ను ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూపరమైన సమస్యలనుపూర్తిస్థాయిలో పరిష్కరించడానికి రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ ను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దశాబ్దాల నుంచి రెవెన్యూపరమైన సమస్యలు ఎన్నో పేరుకుపోయాయని ,రెవెన్యూ పరమైన సమస్యలు ఏవైనా ఉంటే ఈ రెవెన్యూ క్లినిక్ ల ద్వారా పరిష్కారం జరుగుతుందని అన్నారు. తహసీల్దార్ సబ్ కలెక్టర్ వంటి అధికారులతో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రతి సమస్యకు ఇక్కడ పరిష్కారం జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎవరికైతే భూమి ఉందో ఆ భూమి వారిది కాదు, ఎవరికైతే స్థలం ఉందో ఆ స్థలం వారిది కాదు.. ఇలా అనేక రకాలుగా ప్రజలను మోసం చేసి ఇబ్బందులకు గురి చేశారన్నారు. పార్వతీపురంమన్యంజిల్లాలో, మున్సిపాలిటీలో,పార్వతీపురం నియోజకవర్గం లో రెవెన్యూ పరంగా ఎవరైతే ఇబ్బందులు పడ్డారో వారందరికీ న్యాయం చేసే దిశగా ఈ రెవెన్యూ క్లినిక్ లు పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం పార్వతీపురం మన్యం జిల్లా నుంచి మొట్టమొదటిగా ప్రారంభించడం జరిగిందని, మన జిల్లా అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలిచే విధంగా కృషి చేయాలని అధికారులను సూచించారు. రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారానికి ఒక అద్భుతమైన క్లినిక్ ను తయారుచేసిన కలెక్టర్, సబ్ కలెక్టర్, రెవెన్యూ జిల్లా అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ మున్సిపాలిటీలో వార్డుల పెంపు - పారదర్శకంగా సాగిన ప్రక్రియ

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ ఎల్లో సింగం
నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్ బాబు జగ్జీవన్ రామ్ బిల్డింగ్ నందు జరిగిన అత్యవసర సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో నందిగామ మున్సిపాలిటీ వార్డుల విభజనపై కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్రస్తుతం నందిగామ పట్టణం 7.28 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సుమారు 54,830 మంది జనాభాతో ఉన్నది. వీరిలో 36,388 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. నగర పంచాయతీ స్థాయి నుంచి ఇటీవల గ్రేడ్%-%2 మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిన నందిగామలో ఇప్పటివరకు 20 వార్డులు ఉండగా, జనాభా పెరుగుదల దృష్ట్యా వీటిని 28 వార్డులుగా విభజించే ప్రతిపాదన ఆమోదం పొందింది.ప్రస్తుతం ప్రతి వార్డులో సగటుగా 1,500%-%1,600 ఓట్లు ఉండగా, తాజా నిబంధనల ప్రకారం ఒక్కో వార్డులో 1,150%-%1,400 ఓటర్లు మాత్రమే ఉండాలి. ఈ కారణంగా వార్డుల పెంపు అవసరమైందని సమావేశంలో వెల్లడించారు.ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ – "నందిగామ పట్టణ అభివృద్ధి దిశగా ఇది కీలకమైన అడుగు. పారదర్శకంగా పని చేస్తూ ప్రతి దశలోనూ ప్రజలకు సమాచారం అందించాము. అన్ని నోటీసు బోర్డుల ద్వారా ప్రజలకు వివరాలు తెలియజేశాము. ఈ ప్రక్రియకు సహకరించినఅధికారులు, ప్రజాప్రతి నిధులు, పట్టణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి వార్డుల పెంపు ప్రతిపాదనను అధికారికంగా సమర్పించనున్నట్టు ఆమె తెలిపారు. ఈ నిర్ణయంతో నందిగామ మున్సిపాలిటీ భవిష్యత్తు ఎన్నికలు 28 వార్డుల ఆధారంగా జరగనున్నాయని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.





# నందిగామలో సూపర్ జి ఎస్ టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,

## వ్యాపారులకు కరపత్రాల పంపిణీ చేసినా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ, అక్టోబర్ 6: ఎల్లో సింగం రిపోర్టార్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు సోమవారం నాడు నందిగామ పట్టణంలోని కోర్టుల రోడ్డు మరియు సీఎం రోడ్డు ప్రాంతాల్లో జరిగిన సూపర్ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాపారస్తులకు జి ఎస్ టీ సంబంధిత ప్రయోజనాలు, సేవింగ్స్ వివరాలు తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా వ్యాపారులు జి ఎస్ టీ వ్యవస్థలోని సూపర్ సేవింగ్స్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రోత్సాహం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యాపారులతో మాట్లాడుతూ, "ప్రభుత్వం వ్యాపారుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. సూపర్ జి ఎస్ టీ సూపర్ సేవింగ్స్ ద్వారా మీరు మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చు. ఈ కరపత్రాలలో వివరాలు ఉన్నాయి, వాటిని ఉపయోగించుకోండి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,ఆర్డీవో బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ లోవరాజ్, వార్డ్ కౌన్సిలర్లు,స్థానిక వ్యాపార సంఘాల ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. వ్యాపారులు ఎమ్మెల్యే చొరవకు స్వాగతం పలికారు మరియు జి ఎస్ టీ సంబంధిత సందేహాలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం పట్టణంలోని వ్యాపార వర్గాలకు మరిన్ని అవగాహన కల్పించింది.



విజయనగరం:: ఎల్లో సింగం న్యూస్.
ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగను పురష్కరించుకుని నిర్వహిస్తున్న "విజయనగరం ఉత్సవాలు - 2025" ప్రారంభ వేడుకలలో పాల్గొన్న గోవా గవర్నర్ అశోక గజపతి రాజు కలిసిన తెలుగుదేశం యువ నాయకుడు 41 డివిజన్ పెనుమత్స రాజు...

# చుంచుపల్లి మండల జడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచ్ దరఖాస్తు స్వీకరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో చుంచుపల్లి మండల నాయకులు బోదాసు కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీ చైర్పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు ఐ ఎన్ టి యు సి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని మండలంలోని గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చుంచుపల్లి మండల నాయకులు రాయల శాంత్తయ్య,కూన్సత్ కిషన్,పల్లెపు వెంకన్న,మొగిలి శెట్టి నాగేశ్వరావు, కృష్ణారావు మాజీ ఉపసర్పంచ్, తాటి వెంకటేశ్వర్లు,హాలవత్ రుక్మిణి,కుంచెం వెంకటేష్, పల్లి ప్రణయ్,గాంధీ, గణేష్, బానోత్ బుచ్చ, సోప్పరి సుధాకర్,గన్నేర్ల రాకేష్,మడికంటి మణికంఠ మరియు ప్రశాంతి నగర్,3 ఇంక్లైన్, 4ఇంక్లైన్,పెనుబల్లి, గ్రామపంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రనిమ్మ మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే



తిరుపతి అక్టోబర్ 6(ఎల్లో సింగం)
సోమవారం నారావారి పల్లి నందు స్వర్గీయ నారా రామూర్తి నాయుడు సతీమణి శ్రీమతి. ఇంద్రానమ్మ మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిషిన్ కార్పొరేషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తిరుపతి మాజీ MLA.

# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్

## చిత్ర పటాలకు పాలాభిషేకం





దేవీపట్నం (ఎల్లో సింగం ప్రతినిధి):
రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో గల ఇందుకూరుపేట గ్రామంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆటో,మ్యాజిక్,టాక్సీ డ్రైవర్లకు 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతూ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంలో భాగంగా రాష్ట్రమంతా ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు నేరుగా వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగింది ఈ సందర్భంగా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో సోమవారం స్త్రీశక్తి భవన్ వద్ద ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లు ఆధ్వర్యంలో దేవిపట్నం కూటమి నాయకులు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి అలానే ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి చిత్రపటాలకు ఆటో సోదరులు పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తిపరిచారు ఈ సర్దార్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ జీవన ఆర్థిక ఇబ్బందుల్లో కష్టతరంగా మారిన తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక నగదు సాయం చేసి కుటుంబ పోషణకు ఎంతో ఉపయోగంగా అందించడం జరిగిందన్నారు..రాయుడు మాట్లాడుతూ ఇంకా కొంతమంది ఆటో సోదరులకు చలానాలు పెండింగ్ ఉండటం వలన,లైసెన్స్ లేకపోవటం,ఆటోకి సంబంధించిన పేపర్స్ సరిగ్గా లేకపోవటం వలన పెండింగ్ లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం అలాంటి వారికీ నేరుగా మన ఆవరణలో వున్నా సచివాలయాల్లో కరప్షన్ చేసుకుని అప్లై చేసుకునే అవకాశాన్ని ఇంచ్చిందని గమనించి ఇంకా పెండింగ్ లో వున్నా ఆటో సోదరులు నమోదు చేసుకోవాలని ఎవరు అధైర్య పడవద్దని తెలియచేసారు..కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు,మాజీ మండల అధ్యక్షులు,సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు మరియు జిల్లా నాయకులు పాల్గొనగ జనసేనపార్టీ అధ్యక్షులు చారపు వెంకటరాయుడు,ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు,సీనియర్ నాయకులు కట్టమూరి వీరబాబు,డివిటి అంజి, మట్టా సందీప్ నాయుడు,కోండ్ల సురేష్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గాప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు...

# జీఎస్టీ పైన అవగాహనా కార్యక్రమం

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్



రంపచోడవరం అక్టోబర్ 6 (ఎల్లో సింగం ప్రతినిధి):
సోమవారం సాయంకాలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అన్ని మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు సూపర్ జీఎస్టీ, టీచింగ్ ఎట్ టాలెంట్ లెవెల్ శిక్షణ కార్యక్రమాన్ని ఈరోజు సాయంకాలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ వివిధ రకాలైన వస్తువులపై తగ్గిన ధరలకు ఉపాధ్యాయులు అందరూ తెలుసుకొని విద్యార్థులందరికీ వివరించాలని ఆయన అన్నారు. ఆరు రోజులపాటు మూడో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు విజ్జనబోధించుచున్న ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. జీఎస్టీ గురించి టీచింగ్ ఎట్ టాలెంట్ లెవెల్ కొరకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ శిక్షణకు వచ్చిన ఉపాధ్యాయులు అందరూ ఆరు రోజులపాటు జరిగే శిక్షణలో పూర్తిగా అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. క్విజ్ పోటీల్లో, వ్యాచరచనలలో బాగా కనబరిచిన వారికి ప్రైజులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కృష్ణమోహన్, రామ తులసి, సుజాత, మండల విద్యాశాఖ అధికారులు బాపన దొర, ఎంవివి సత్యనారాయణ, సూరారెడ్డి, అబ్బాయి దొర, డిఆర్పీలు, సి ఆర్ టి లు, రిసోర్స్ పర్సన్ లు, ప్రభుత్వ పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సూపర్డెంట్ బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందుకూరుపేట గ్రామపంచాయతీ నందు

## ఆది కర్మయోగి యాక్షన్ ప్లాన్ ప్రారంభం





దేవీపట్నం అక్టోబర్ 6 ( ఎల్లో సింగం ప్రతినిధి )
అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామపంచాయతీ నందు ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది రెండవ విడతలో ఇందుకూరుపేట గ్రామం పేరును ప్రతిపాదించడంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమంలకు శ్రీకారం చుట్టడం జరుగుతుంది దీనిలో భాగంగానే ఇందుకూరుపేట గ్రామంలో సర్పంచ్ కారం కృష్ణ బాబు, ఎంపీడీవో ఎస్.సల్మాన్ రాజు, టిడిపి మండల అధ్యక్షులు గొళ్ళ చంటిబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అయినాల వెంకటేశ్వరరావుఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది అనంతరం వార్డు సభ్యులు సచివాలయం సిబ్బందితో గ్రామంలో కొన్ని ప్రధాన వీధులు తిరిగి ఎక్కడెక్కడ సీసీ రోడ్లు డ్రైనేజీలు అవసరమో గుర్తించడం జరిగినది ఈ కార్యక్రమం రెండు రోజులు పాటు జరుగుతుందని ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని చివరగా గ్రామసభలో గ్రామంలో కు కావలసిన లిస్టును తయారుచేసి ఆమోదం కోసం ఉన్నత స్థాయి అధికారులకు పంపించడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్ సల్మాన్ రాజ్ తెలిపారు ఇందుకూరుపేట గ్రామంలో ప్రజలకు అవసరమగు మౌలిక వసతులు అయినటువంటి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ కార్యాలయాలకు ప్రహరీ గోడలు కాంపౌండ్ వాల్,,బీటీ రోడ్లు, కల్వర్టులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, స్మశాన వాటిక దగ్గర అభివృద్ధి పనులు, కరెంటు స్తంభాలకు ప్రతిపాదనలు, మంచినీటి ట్యాంకులు నిర్మాణాలు, ప్రజలకు అవసరముగా అతి ముఖ్య పనులు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని గ్రామంలో అధికారులతో ప్రతి వీధి సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సెప్టెంబర్ నెలలో ఇందుకూరుపేట సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావు, జనసేన నాయకులు కట్టుమూరి వీరబాబు, వార్డు సభ్యులు, పాతర బాబ్జి, పల్లపాటి నాగేశ్వరరావు, ఇందుకూరుపేట పంచాయతీ కార్యదర్శి ఎం. సురేష్, సచివాలయం సిబ్బంది ప్రమీల,, తేజస్వి, వినోద్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు - ఎస్ఐ సుబ్రహ్మణ్యం

## నిబంధనలు ఉల్లంఘించి, పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు




చల్లపల్లి ఎల్లో సింగం న్యూస్
చల్లపల్లి ఊరేగింపుల్లో ముందస్తు అనుమతులు లేకుండా ఎవరైనా నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చల్లపల్లి ఎస్ఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. స్థానిక పోలీస్టేషన్లో సోమవారం సాయత్రం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఊరేగింపుల్లో అనుమతి తీసుకున్న ప్రకారం, డిజెలు, మైకులు పెట్టుకోవాలనీ, అలాకాకుండా కొన్నిచోట్ల పరిమితికి మించి డిజెలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనిఅన్నారు. ఊరేగిం పులుప్రశాంత వాతావర ణంలో అందరూ కలిసి పండుగలా జరుపుకోవటంలో తప్పులేదనీ, కానీ డీజేల పేరుతో అలజడి సృష్టించటం సరికాదన్నారు. చల్లపల్లి మండలం యార్లగడ్డలో నిబంధనలను అతిక్రమిం చటంతోపాటు అనుమతుల గురించి ప్రశ్నించిన పోలీసు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకపరిచిన వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. దసరా సందర్భంగా అమ్మవారి ఊరేగింపుల్లో అనుమతించిన మేరకు మాత్రమే మైకులు ఏర్పాటుచేసుకుని ఎటువంటి అవరోధాలు, ఆరోపణలకు తావులేకుండా కార్యక్రమాన్ని జరుపుకుని పోలీసువారికి సహకరించాలని ఎస్ఐ సుబ్రహ్మణ్యం ప్రజలను కోరారు.

# చేసిన సేవలే గుర్తింపునిస్తాయి.....

## రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

- తడి చెత్త, పొడి చెత్త వేరు చేయగలిగితే రీసైక్లింగ్ సులువు పద్ధతిలో చేయొచ్చు
- స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్-2025 ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- చేసిన సేవలు వృధా అవ్వవని,గుర్తింపునిస్తాయని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. స్థానిక రాయల్ కన్వెన్షన్ లో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్-2025 ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ముందుగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి జ్యోతి ప్రజ్వలన చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని, కష్టపడి పనిచేసిన కార్మికులను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. చెత్త రహిత మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దే బాధ్యత పారిశుధ్య కార్మికులకు ఉందన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ ఇళ్లల్లో వాడే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించగలిగితే రీసైక్లింగ్ సులువు పద్ధతిలో చేయొచ్చని అన్నారు. దేశం అన్ని విషయాల్లో ముందు ఉన్నప్పటికీ పారిశుధ్య విషయంలో మాత్రం వెనుకంజలో ఉందని, దానికి ప్రధాన కారణం ప్రజల్లో అవగాహన లేకపోవడమేనని అన్నారు. చెత్త నుంచి సంపద తయారు చేసుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఉన్నామని, అదే జరిగితే చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చి దిద్దుకోవచ్చు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పిల్లల నుంచి పెద్దల వరకు పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలనిఅన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం, తాగునీరు, విద్య అలాగే వివిధ విభాగాల్లో పనిచేసే ఉత్తమ అవార్డులు పొందిన ప్రతి ఒక్కరు పలువురి సిబ్బందికి ఆదర్శం కావాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక మాట చెప్పారు.. ప్రతినెల మూడో శనివారం మీలో మార్పు రావాలి.. మన నుంచి మార్పు రావాలి.. ప్రతి ఇంటి నుంచి మార్పు మొదలవ్వాలి అన్న ఒక్క గొప్ప సంకల్పం తో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర నినాదాన్ని తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా తీసుకొచ్చారని అన్నారు. మార్పు అనేది మన నుంచే మొదలవ్వాలి.. ఆ మార్పు పలువురికి ఆదర్శం కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, ఉత్తమ సేవలందించిన మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# నిజమైన వారియర్స్ పారిశుధ్య కార్మికులే

## రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





రంపచోడవరం అక్టోబర్ 6(ఎల్లో సింగం ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన జిల్లా స్వేచ్ఛంద్ర పారిశుధ్య అవార్డు ప్రధానం కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ మాట్లాడుతూ నిజమైన వారియర్స్ పారిశుధ్య కార్మికులేనని గ్రామాలలో పారిశుధ్య కార్మికుల వల్ల ప్రజలు ఆరోగ్యాంగా ఉంచడానికి పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి పారిశుధ్య కార్మికులు కాపాడే గొప్ప వారియర్స్ అని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్,రాష్ట్ర జానపద కళ చైర్మన్ వంపూరు గంగులయ్య సెంట్రల్ కాఫీ బోర్డు సభ్యులు కూరసా ఉమా మహేశ్వరారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ గ్యానా ప్రకాష్ సర్పంచులు ఎంపీటీసీలు టీడీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల సమస్యలపై వినతులు



సీతంపేట అక్టోబర్ 6(ఎల్లో సింగం) గిరిజనులసమస్యలు పరిష్కరించాలనిపలువురు గిరిజనులు విన్నవించారు. సోమవారం పిజిఆర్ఎస్ ను ఐటిడిఎలోఎపిఒ చినబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కేసరకు చెందినచినబాబు ఇంటి పక్కన ఉన్న చింత చెట్టు తొలగించాలనివిన్నవించారు. జజ్జువ చెందిన సులోమి స్టాఫ్ నర్స్ పోస్ట్ఇప్పించాలని, రాయిమనుగూడకు చెందిన సింగన్న పవర్ టిల్లర్ లోన్ ఇప్పించాలని, ఇప్పగూడకు చెందిన పెద్దింటి వేణు గుమ్మడినుంచి ఇప్పగూడ గ్రామానికి మంజూరైన రహదారి పూర్తిచేయాలని, ఎగువ చింతలాపోలూరుకు చెందిన సన్యాసిగ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని, కిరపకు చెందినరమేష్ బాబు మినీ రేషన్ డిపో మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఇ రమాదేవి డిప్యూటీ డిఇఓ రామ్మోహన్ రావు, పిహెచ్ ఒ వెంకట గణేష్, డిప్యూటీ డిఎం హెచ్ ఒ విజయ పార్వతి, ఎఒ వాహిని తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో 336 మందికి వైద్య పరీక్షలు



సీతంపేట అక్టోబర్ 6 (ఎల్లో సింగం) సీతంపేట ఏరియా ఆసుపత్రిలో 336 మందిరోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.సోమవారం సీతంపేట ఆసుపత్రి రోగులతోకిటకిటలాడింది. గత నెల రోజులుగా వర్షాలుఏజెన్సీలో కురుస్తుండడంతో వైరల్. టైఫాయిడ్ మలేరియా జ్వరాలతో బాధపడుతున్న వారుసీతంపేట ఏరియా ఆసుపత్రికి వైద్య నిమిత్తంవచ్చారు. మరో ప్రక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రడాక్టర్లు సమ్మె చేస్తుండడంతో రోగులు తాకిడిపెరిగింది. రోగులతో అన్ని వార్డులునిండిపోయాయి. ఏరియా ఆసుపత్రి నుంచిబదిలీపై వెళ్లిపోయిన వైద్యుల స్థానంలో కొత్తవారినినియమించకపోవడంఉన్నవైద్యులతోనేరోగులకు సేవలు అంది ఇవ్వాల్సిన పరిస్థితినెలకొంది.

# స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు

## చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణ కమిటీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం ఈనెలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించటంతోపాటుభద్రాద్రిజిల్లా చుంచు పల్లిలో మండలంలో జడ్పీటీసీ తో పాటు అన్ని ఎంపీటీసీ, సర్పంచ్, వార్డులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసారు.తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రివర్యులు ,,శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మరియు ఆదేశానుసారం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కష్టపడే నిఖార్సైన, నిజాయితీ కల్గిన కార్యకర్తలను అభ్యర్థులుగా బరిలోకి దింపి ఎన్నికల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్పసన్ కంచర్ల చంద్ర శేఖర్ ,బోధసు కనకరాజు కుంసొత్తు కిషన్, శ్రీనివాసరెడ్డి , లక్ష్మణ్ నాయక్ గారు, శాంతన్న , పల్లపు వెంకటేశ్వర్లు

# ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం

## మృతి చెందిన టిడిపి పార్టీ కుటుంబ సభ్యునికి రూ. 5 లక్షల ప్రమాద బీమా

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, (ఎల్లో సింగం)

రామచంద్రపురంకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇటీవల అకాల మరణం చెందిన పవన్ సాయి కుమార్ సిద్ధనాటి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి మంజూరైన రూ. 5 లక్షల చెక్కును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యకర్తల సంక్షేమం కోసం దేశంలో ఏ పార్టీ అందించని విధంగా రూ. 5 లక్షల భీమాను తెలుగుదేశం పార్టీ అందిస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా తెలుగుదేశం పార్టీ కు రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదయ్యాయి అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను ఏనాడు విస్మరించబోమని, మృతి చెందిన వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధతో ఇన్సూరెన్స్ బీమాను అమలు చేస్తున్న మంత్రి నారా లోకేష్ కృషి, కార్యకర్తల పట్ల ఉన్న అంకితభావం అభినందనీయం అన్నారు.

చెక్కు అందించిన అనంతరం ఆ కుటుంబానికి ఓదార్పు చెప్పి, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం అండగా ఉంటుంది...

## మంత్రి అచ్చెన్నాయుడు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లాలో ఇన్ ఛార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం పర్యటించారు. కురుపాం గిరిజన గురుకుల కళాశాలను సందర్శించారు. వైద్య గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షించారు. విద్యార్థులు అస్వస్థతకు గల కారణాలు. సమగ్ర నివేదిక ఇవ్వాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. పాలకులు అస్వస్థతకు గల కారణాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఘటనను సీఎం చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. సమస్య ఎందువల్ల వచ్చిందనే అంశాలను నిర్ధారించేందుకు ప్రత్యేక వైద్య బృందాలను పంపిస్తామన్నారు. ఇలాంటి ఘటనలు గాకుండా ఉండేందుకు ప్రభుత్వ అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.



# ఈనెల 8న రాజా కళాశాలలో అంతరిక్ష వారోత్సవములు...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణంలో ఉన్న స్థానిక రాజా ఆర్ యస్ ఆర్ కె రంగారావు కళాశాల మరియు శ్రీహరికోట సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ వారు సంయుక్తంగావరల్డ్ స్పేస్ వీక్ - 2025 ను ఈ నెల 8 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు రాజా కళాశాల ప్రాంగణంలో నిర్వహించినట్లు సోమవారం రాజా కళాశాల ప్రిన్సిపల్ సి హెచ్ వీరేంద్ర కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులకు కొన్ని వివరాలు వెల్లడించారు. పూర్వాపరం వరల్డ్ స్పేస్ వీక్ అనేది విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతికతల ఉత్సవం. మానవ జీవితాన్ని మెరుగుపరచడంలో వాటి పాత్రను గుర్తించడానికి ఈ కార్యక్రమం జరుపుకుంటారు. 1999లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ (%ఖచీ+ూా%) ప్రతి సంవత్సరం అక్టోబర్ 4 నుండి 10 వరకు వరల్డ్ స్పేస్ వీక్ (%ఔూఆ%) నిర్వహించాలని ప్రకటించింది. 1957 అక్టోబర్ 4న తొలి ఉపగ్రహం "స్పుట్నిక్%-%1" ప్రయోగం మరియు 1967 అక్టోబర్ 10న "అవుటర్ స్పేస్ ఒప్పందం" గుర్తింపుగా ఈ తేదీలు నిర్ణయించబడ్డాయి.2025 సంవత్సరానికి వరల్డ్ స్పేస్ వీక్ థీమ్ "లివింగ్ ఇన్ స్పేస్". ఈ థీమ్ అంతరిక్షంలో మనిషి శాశ్వత నివాసం ఏర్పరచుకోవడంలో అవసరమైన సాంకేతికతలు, ఆవిష్కరణలు మరియు సవాళ్లను ప్రతిపాదిస్తుంది. అంతరిక్షం తీవ్రమైన ఉష్ణోగ్రతలు, శూన్యత, మరియు




జీవన మద్దతు వ్యవస్థల అవసరం ఉన్న ప్రమాదకర వాతావరణం. అంతరిక్షంలో నివసించడం అంటే స్వయం సమృద్ధిగా, సాంకేతికంగా అభివృద్ధి చెందిన వసతులను ఇతర గ్రహాలపై ఏర్పాటు చేయడం. అయితే, బరువుల, రేడియేషన్, రవాణా ఖర్చు, మానసిక ఒత్తిడి వంటి సవాళ్లు ఎదురవుతాయి. వీటిని కృత్రిమ గిరాకి,ఆధునిక జీవన మద్దతు వ్యవస్థలు, రేడియేషన్ రక్షణ, స్థానిక వనరులతో నిర్మాణం వంటి పద్ధతులతో తగ్గించవచ్చు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (SDSC SHAR)"భారత అంతరిక్ష కేంద్రం"ప్రతి సంవత్సరం ఇస్రో ఆధ్వర్యంలో వరల్డ్ స్పేస్ వీక్‌ను ప్రజా అవగాహన కార్యక్రమాల రూపంలో నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం %ాణూాజ ాానూా=% ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లోని ఆరు ఎంపిక చేసిన కేంద్రాలలో ఈ ఉత్సవాలను జరుపుతోంది.

**లక్ష్యం:**

బొబ్బిలి, విజయనగరం, పార్వతీపురం ప్రాంతాల విద్యార్థులు, ప్రజలకు అంతరిక్ష సాంకేతికతల ప్రయోజనాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

**కార్యక్రమ వివరములు:**

ఈ వేడుకలు అక్టోబర్ 8న రాజా ఆర్ఎస్ఆర్కే రంగారావు కాలేజీలో ప్రారంభమవుతాయని అన్నారు.మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు, క్విజ్, డ్రాయింగ్, సైన్స్ ఫెయిర్, పోస్టర్ ప్రెజెంటేషన్లు, "వాక్ ఫర్ స్పేస్ వీక్", సీనియర్ ఇస్రో శాస్త్రవేత్తలతో చర్చలు, "స్పేస్ ఆన్ వీల్స్", వీడియో ప్రదర్శనలు వంటివి. SDSC SHAR మరియు రాజా ఆర్ఎస్ఆర్కే కాలేజ్ మేనేజ్మెంట్ ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా కృషి చేస్తున్నాయిని చెప్పారు. ప్రారంభోత్సవం మరియు ముగింపు కార్యక్రమాలకు ఇస్రో మరియు %ాణూాజ ాానూా=% కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలు, అధికారులు హాజరవుతారని తెలిపారు. పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని అన్నారు.ప్రజలందరూ, విద్యార్థులందరూ ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకుని బొబ్బిలిలో జరగనున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు...

## పట్టు వస్త్రాలు సమర్పించిన అశోక్ గజపతిరాజు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

విజయనగరంలో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఉత్సవాల్లో భాగంగా ఆలయ అనువంశిక ధర్మకర్త గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సోమవారం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అశోక్ సతీమణి వినీలా గజపతిరాజు, కుమార్తె కుమార్తె, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో అర్చకులు, అధికారులు అశోక్ గజపతిరాజు కు స్వాగతం పలికారు.పూజల అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని ఆలయ ఈవో శిరీష, ఉత్సవాల ప్రత్యేకాధికారి మూర్తి ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది ఉత్సవాల నాటికి అమ్మవారి నూతన ఆలయం అందుబాటులోకి వస్తుందన్నారు. కొన్ని కారణాలవల్ల రెండేళ్లుగా ఆలయ ఆధునికీకరణ ముందుకు సాగలేదని చెప్పారు. ప్రస్తుతం ఆ సమస్యలన్నీ తొలిగిపోయాయని, కొత్త ఆలయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని అన్నారు.పాలకులు రాజ్యాంగం వ్యవస్థలను గౌరవించాలని చెప్పారు.సొంత మతాలను ఆదరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలని అశోక్ గజపతిరాజు అన్నారు.

# మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కల్లుపల్లి సురేంధర్ రెడ్డి



తిరుపతి అక్టోబర్ 6 ( ఎల్లో సింగం)

ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపి ఏంఏఫ్) రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కల్లుపల్లి సురేంధర్ రెడ్డి నియమింప పడ్డారు. విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేస్తూ తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కల్లుపల్లి సురేంధర్ రెడ్డిని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఏపి ఏంఏఫ్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిల్లీబాబు రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా కల్లుపల్లి సురేంధర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు మొదటగా డిల్లీబాబు రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, యూనియన్ బలోపేతానికి అందరిని కలుపుకొని కృషి చేస్తానన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in